**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.01.2019.**

# సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో ప్రారంభమైన మొబిలైజేషన్

విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది మరియు అధికారులు వృత్తినైపుణ్యం మెరుగుపర్చుకునే ప్రక్రియలో భాగంగా విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు మొబిలైజేషన్ శిక్షణా కార్యక్రమాన్ని ది. 21. 1. 19న పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి. రాజకుమారి ఐపిఎస్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విధి నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు సలహాలు, సూచనలను క్రైమ్ డిసిపి గారు అందించడం జరిగింది.

ది. 21. 01. 2019 నుండి ది. 05. 02. 2019 వరకు నిర్వహించే మొబిలైజేషన్ కార్యక్రమంలో సిటీ ఆర్మ్‌డ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మరియు అధికారులకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ అందించడం జరుగుతుంది. వృత్తి నైపుణ్యం మెరుగుపర్చుకుని మరింత చురుగ్గా వ్యవహరించేందుకు వివిధ అంశాలకు సంబంధించి ఈ మొబిలైజేషన్ కార్యక్రమంలో శిక్షణా అందిస్తారు.

కార్యక్రమంలో సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసిపి శ్రీ బి. చంద్రశేఖర్, ఏ. ఆర్. ఆర్. ఐ. లు, ఆర్. ఎస్. ఐ. లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--